AP 4PG 21 11 2024 THURSDAY qxp_Layout 1 20-11-2024 08:51 PM Page 1

విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
గురువారం 21 - 11 - 2024

# రైతు పెట్టుబడి రాయితీ అన్నధాత సుఖీభవ క్రింద "తక్షణమే"20,000రూ" రైతులకు అందించాలి

అనంతపురం, నవంబర్ 20 (అనంత ప్రభ)

ఏపి రైతుసంఘము అనంతపురము జిల్లాసమితి అద్వర్యంలో రాష్టసమితి పిలుపు మేరకు జిల్లాకలెక్టర్ కార్యాలయముదగ్గర రైతాంగ సమస్యలపై నిరసనచేసి డి ఆర్ఓ గా"మలోల వినతిపత్రము ఇవ్వడముజరిగింది.ఈ సంధర్భంగా జిల్లారైతుసంఘము అద్యక్షులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,

జిల్లావ్యాప్తంగా రైతులు ఖరీఫ్ లో పంటలు సాగు చేసి పంటలుపండక,గిట్టుబాటు ధరలేకఇబ్బందులు పడుచున్నారు,మరియు రభీలో పంటలపరిస్థితి చీడపీడలతోపరిస్థితికూడ అదేవిధంగావుందిమరో ప్రక్క అరకోర పండిన,వేరుశనగకు, పత్తికిగిట్టుధరలేదు మొక్కజోన్న,కోర్ర తదితర పంటలపరిస్థితి కూడ అదేపరిస్థితి కావున ప్రభుత్వము

2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ || 20వేలు పెట్టుబడిసాయం అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వ విధానాలవల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతుకుటుంబంపై సుమారు 2 లక్షల 45 వేల రూపాయల రుణం ఉన్నది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో కరువు పరిస్థితి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్ సీజన్లో సుమారు లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయలేకపోయారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసింది. రబీ సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడికోసం ఎదురుచూస్తున్న దశలో మీరు ప్రకటించిన రైతుకు 20 వేల రూపాయల పెట్టుబడిసాయం ఇచ్చి ఆదుకోగలరు. గతప్రభుత్వవిధానాలవలన జగనన్న భూరక్షఫథకముక్రింద రైతులు చాలామంది భూములు తక్కువవిస్తీర్ణముతో,జాయింట్ పేర్లుతో రైతులు ఋణాలు రెన్యూవల్ కాక రకరకాలు ఇబ్బందులుపడ్డారురీసర్వే జరిగిన గ్రామాలలో రిజిష్టేషన్ ప్రక్రియకూడ సరిగా కోనసాగడములేదు, కావున2020అడంగల్ ప్రకారము భూములను అన్ లైన్ లో నమోదుకుచట్టముచేయాలి.జిల్లాలో దాదాపుగా 14,000మందిరైతులకు మిస్ మ్యాచ్ పేర్లతో దాదాపుగా 22.11కోట్లరూపాయలుతక్షణమే రైతులకు అందించాలి, జిల్లారైతులు తీసుకున్నఅన్నిఋణాలను మాఫీచేసి తిరిగి కోత్తఋణాలు మంజూరు కోసము కృషిచేయాలి, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గత 14 సంవత్సరాలుగా అటకెక్కింది. ఈ దశలో తుంగభద్ర,హంద్రీనివాప్రాజెక్టు మరమ్మత్తులకు,కాలువల అధునీకరణకు నిధులు మంజూరుచేయాలి. అలాగే వెనకబడిన ప్రాంతమైన అనంతపురము జిల్లాకు కేంద్రరాష్టప్రభుత్వాలు 10,000వేలకోట్లు బడ్జెట్లో కేటాయించి సాగునీటిరంగ అభివృద్ధికి తోడ్పడగలరు.జిల్లాల్లో చెరువులు,కుంటలు, ఉన్నాయి. గత అనేక



సంవత్సరాలుగా చెరువులు అక్రమణలకు గురై కనీస మరమ్మత్తులకు నోచుకోలేదు. చెరవుల పునరుజ్జీవనానికి తమరు దృష్టిసారించగలరు.32 మంది విద్యార్థుల ప్రాణత్యాగాలు, ప్రజాప్రతినిధుల రాజీనామాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం కాకుండా నిలువరింప చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురాగలరు.ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వై.యస్. రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో పలు జిల్లాల్లో సెజ్ల

పేరుతో పరిశ్రమలు, ప్రాజెక్టులకోసం రైతుల నుండి సేకరించిన భూములు వినియోగించనందున ఆ భూములను తిరిగి రైతాంగానికి అప్పగించాలి. ప్రస్తుత రబీ సీజన్లో రైతాంగం సాగు చేస్తున్న పంటలన్నింటికి రాష్ట్ర ప్రభుత్వం పంటల భీమా సొమ్ము ప్రభుత్వమే భరించి రైతాంగాన్ని ఆదుకోవాలి.

పాల్గోన్నవారు,జిల్లారైతుసంఘము ఉఫాద్యక్షులు,వెంకటరాముడు యాదవ్ ,కౌలురైతు సంఘము ప్రధానకార్యదర్శి నీళ్ళపాలరామక్రిష్ణ, జిల్లా రైతుసంఘము ఉఫాద్యక్షులు నాగేశ్ , జిల్లా రైతుసంఘము నాయకులు,మధుయాదవ్ ,జిల్లా చేనేతసబ్ కమిటీ మెంబర్ చేనేతమధు,జిల్లారైతుసంఘమునాయకులు,లలితమ్మ, మన్నీల వెంకట రాముడు,బండి వెంకటరాముడు,ఓబిరెడ్డి, ఆదినారాయణ, నారాయణస్వామి, రామాంజినేయిలు, ఆదెన్న, సంజీవరాయిడు తదితరులుపాల్గోనడమైనది

# చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వినతిపత్రం



శింగనమల, నవంబర్ 20 (అనంత ప్రభ)

శింగనమల నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలు పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వినతిపత్రం అందజేశారు.

నియోజకవర్గ పరిధిలోని గండికోట నుండి పుట్లూరు వయా సుబ్బరాయ సాగర్ ఎత్తిపోతల పథకంకు ఫైనాన్స్ క్లియరెన్స్ లభిస్తే, దాదాపు 35,000 వేల ఎకరాల భూమి సాగులోనికి వస్తుందని. అలాగే

శింగనమల మండలంలోని రాచేపల్లి గ్రామ సమీపంలో ఉన్న లెదర్ ఫ్యాక్టరీ ని పునఃప్రారంభం చేస్తే, దాదాపు 3,000 మంది ఎస్సి కుటుంబలకు ఉపాధి లభిస్తుందని.అలాగే మండలంలో 2003 సం.లో నీటి ముంపునకు గురైన ఉల్లికల్లు, ఉల్లికంటి గ్రామ ప్రజలుకు పునరావాసంకు ఇచ్చే నిధులు పాత ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గాకుండా, కొత్త ప్యాకేజీ కింద ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

బుక్కరాయసముద్రం, నార్పల, గార్లదిన్నె లను కరువు మండలాలుగా ప్రకటించిన నేపథ్యంలో ఆ మండలాల రైతులును ఆదుకోవాలని కోరారు.

జిల్లాలో ఎంతో వెనకబడిన ఎస్సి నియోజకవర్గమైన శింగనమల కు ఎక్కువ నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ సమస్యలు పై సానుకూలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు -విజేతలకు బహుమతి ప్రధానం

ఉరవకొండ, నవంబర్ 20 (అనంత ప్రభ)

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగాముగిశాయి.. ఈ కార్యక్రమానికి ఎం ఈ ఓ ఈశ్వరప్ప ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని నిరుద్యోగులకు గ్రంథాలయాలు ఎంతో తోడ్పడుతున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రంథాలయాల వినియోగించుకొని అభివృద్ధి పథంలో నడవాలని ఆయన కోరారు. జిల్లా పరిషత్ సెంటర్ స్కూల్ హెచ్ యం . శ్రీమతి రాజేశ్వరి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వారం రోజులపాటు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం అందులో విద్యార్థిని విద్యార్థులకు విలువైన సమాచారం అందిచారన్నారు. గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులతో బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వై .ప్రతాపరెడ్డి జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు పి ఈటి కిరణ్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాఠకులు ప్రజలు



పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా గ్రంథాలయాధికారి ప్రతాపరెడ్డి సహకరించిన అధికారులకు పాత్రికేయులకు ప్రజా ప్రతినిధులకు మరియు మీడియా వారికిఅందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

# ఆర్. డి.టి. ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం వేడుకలు

అనంతపురం, నవంబర్ 20 (అనంత ప్రభ)

రాప్తాడు మండలం పంగల్ రోడ్డు నందు స్థానిక ఆర్.డి.టి సమ్మిళిత ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.డి.టి మహిళా సాధికారత డైరెక్టర్ డాక్టర్ విశాల ఫెర్రెర్ గారు విచ్చేశారు.

ఆర్.డి.టి మహిళా సాధికారత డైరెక్టర్ డాక్టర్ విశాల ఫెర్రెర్ గారు మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద వారిని కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరిది అలాగే బాలలు కుడా తమ హక్కులను మరియు భాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టుగా భవిషత్తు లో ప్రతి ఒక్కరు అత్యున్నత స్థాయికి ఎదగాలని తెలుపుతూ అమ్మాయిలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అలాగే ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని అలాగే తల్లిదండ్రులు పుట్టుక నుండే అబ్బాయి ని ఒక విదంగా అమ్మాయి ని ఒక విదంగా చుసేవిధానం రూపుమాపి సమాన అవకాశాలు అందించాలి మరియు వారసులు అంటే అబ్బాయిలు మాత్రమే కాదు అమ్మాయిలు కుడా అని తెలియజేసినారు అంతే కాకుండా ఆర్ డి టి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలని ఏర్పాటు చేసి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు ప్రస్తుత సమాజంలో పిల్లలకున్న సమస్యల పట్ల అవగాహన కల్పిస్తూ ప్రతి సంవత్సరం నవంబరు మాసంలో 14 వ తేది నుండి 20 వ తేది వరకు బాలల



హక్కుల వారోత్సవాలు వివద మండలాలలో నిర్వహించడం జరిగిందని తెలియజేస్తూ ప్రభుత్వం బాలలకు కల్పించిన ప్రధానమైన హక్కులు 1.జీవించే హక్కు 2.అభివృద్ధి చెందే హక్కు 3.రక్షణ పొందే హక్కు 4.భాగస్వామ్యపు హక్కులు గురించి తెలియ జేస్తూ ప్రతి ఒక్కరు సమిష్టిగా బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. చివరిగా చిన్నారులకు నిర్వహించిన చిత్రలేఖనం,వ్యాసరచన,ఉపన్యాసం పోటిలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డి ఐ డి డైరెక్టర్ కె.ఎం రఫిక్, పెనుగొండ సి డి.పి ఓ డాక్టర్ శాంతలక్ష్మి, ఆర్ డి టి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ, మేనేజర్ హనుమంతు, పాఠశాల ఇంచార్జి కాసి విశ్వనాథ్, ఉపాధ్యాయులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన... అహుడ చైర్మన్ టి.సి.వరుణ్

అనంతపురం, నవంబర్ 20 (అనంత ప్రభ)

అనంతపురము - హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ టి.సి.వరుణ్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ను కలిశారు. బుధవారము జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ వినోద్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్ తో అహుడ సంస్థ అభివృద్ధి గురించి చర్చించారు. ఉమ్మడి అనంతపురము జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే అహుడా సంస్థకు చైర్మన్ గా నియమితులు కావడం పట్ల శ్రీ టీ.సీ.వరుణ్ గారికి కలెక్టర్ గారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జెసి చాంబర్ లో జాయింట్ కలెక్టర్ శ్రీ శివ నారాయణ



శర్మ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు శ్రీ పొదిలి బాబురావు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు, వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి శ్రీ ఇండ్ల కిరణ్ కుమార్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ మెంబర్గా ఆర్ రమేష్ నాయక్..

పామిడి, నవంబర్ 20 (అనంత ప్రభ)

పామిడి మండలం పాలెం గ్రామానికి చెందినటువంటి ఆర్ రమేష్ నాయక్ రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ మెంబర్గా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ మెంబర్ ఆర్ రమేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశలో అడుగులు వేస్తోందని, సభ్యత్వ నమోదు తో ప్రతి ఒక్కరికి బీమా భరోసాను కల్పిస్తున్నారని, రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ మెంబర్ గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, గుంతకల్లు నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం,గుత్తి మార్కెట్ యాడ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, పామిడి ఇంచార్జి గుమ్మనూరు ఈశ్వర్ కి



కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అంతేకాకుండా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యాడ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, పామిడి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్, రాష్ట్ర గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ మెంబర్ రమేష్ నాయక్, మరియు తెలుగుదేశం,బిజెపి,జనసేన కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# తప్పిపోయిన 8 ఏళ్ల బాలికను గంటలోపు అప్పగించిన అనంతపురం రూరల్ పోలీసులు

అనంతపురం, నవంబర్ 20 (అనంత ప్రభ)

తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన రఫీ, అక్బర్ బీ దంపతులు కుటుంబం సహా అనంతపురం జిల్లా నార్పల మండలం గూగూడుకు రెండ్రోజుల కిందట వచ్చారు. అక్కడ ఓ వేడుకలో పాల్గొని అనంతపురంలోని ఇంద్రజిత్ గుప్తా కాలనీ (మబ్బు కొట్టాల) లో ఉంటున్న బంధువులు ఇంటికి వెళ్లారు. ఈరోజు ఉదయం రఫీ, అక్బర్ బీ కూతురు షేక్ హీనా (8 సం.లు) ఇంట్లో నుండీ చెప్పా పెట్టకుండా వెళ్లిపోయింది. ఈ విషయం గమనించి తల్లిదండ్రులు అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో అనంతపురం రూరల్ సి.ఐ ఎన్ శేఖర్, ఎస్సై కె.రాంబాబుల ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చిన్నారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఫిర్యాదు అందిన గంటలోపు ఈ



బృందాలు షేక్ హీనా ను స్థానిక లక్ష్మీనగర్ ఉర్దూ స్కూలు వద్ద వెదికి పట్టుకున్నారు. రఫీ, అక్బర్ బీ దంపతులకు అమ్మాయిని సి.ఐ, ఎస్సైలు అప్పగించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారిని ట్రేస్ చేయడంలో శ్రమించిన సి.ఐ, ఎస్సై ల బృందాలతో పాటు కానిస్టేబుల్ పాండవను జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

## ముగిసిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



యాడికి, నవంబర్ 20 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో గ్రంథాలయ అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా సచివాలయం ఒకటి వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం నిర్వహించారు. ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని ప్రతి ఒక్కరూ నిత్యం గ్రంథాలయాలకు వెళ్లి చదువుకోవాలన్నారు, ఉపాధ్యాయుడు కొత్త రాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే గ్రంథాలయాలకు రావడం అలవాటు చేసుకోవడం మంచి లక్షణం అని విద్యార్థులకు సూచించారు, అనంతరం విద్యార్థులకు వ్యాస రూప పరీక్ష కాంపిటీషన్ ఏర్పాటు చేయగా వారిలో మంచి ప్రతిభ కనబరిచిన హర్షియాకు మొదటి బహుమతి, హరిణికి రెండవ బహుమతి మరియు డ్రాయింగ్ కాంపిటీషన్లో మొదటి బహుమతి స్ఫూర్తి, రెండో బహుమతి మానస గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది వినయ్ కుమార్, గ్రంథాలయ పాఠకులు రాజేష్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, రాజశేఖర్, రాహుల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు


## ఆ నలుగురు పాత్ర పోషిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి, నవంబర్ 20 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కొండ కింద వీధిలో నివాసముంటున్న లింగం లక్ష్మీదేవి (70) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతురాలికి ఒక కొడుకు మాత్రమే ఉండడం బంధువులు ఎవరు అంత్యక్రియలకు రాకపోవడంతో మృతురాలి కొడుకు లింగం ఓబులదాసు యాడికి మే ఐ హెల్ప్ యు మరియు వేడుకాపుర ఫౌండేషన్ ని సంప్రదించగా, వెంటనే ఫౌండేషన్ తరపున సభ్యులు వెళ్లి లింగం లక్ష్మీదేవి అంత్యక్రియలను వారి సంప్రదాయ పద్ధతిలో లింగం లక్ష్మీదేవి ఇంటి వద్ద నుంచి కోన రోడ్డులోని స్మశానం వరకు పాడే మోసి పూర్తి చేయడం జరిగింది. అయినవాళ్లు దూరమైనా వారికి అంత్యక్రియలు చేయడానికి మనుషులు లేని వారికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవ ఎనలేనిదని, అంత్యక్రియల కార్యక్రమం పూర్తి అయిన తర్వాత లక్ష్మీదేవి కొడుకు లింగం ఓబులదాసు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యుల బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, చందగాని ధృవ నారాయణ, చింతా నరసింహ, సాకరే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్, కావలి సుధాకర్ (వెంకటాంపల్లి) పాల్గొన్నారు

## దాసరి వారి వివాహ వేడుకలకు హాజరైన పలువురు ప్రముఖులు



యాడికి, నవంబర్ 20 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని దాసరి విజయలక్ష్మి, కృష్ణ దంపతుల కుమారుని వివాహ వేడుకలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. బుధవారం నంద్యాల జిల్లా అహోబిలం పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో జరిగిన వివాహ వేడుకల్లో నూతన వధూవ-రులైన పూర్ణచంద్ర, ప్రియాంక లను యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, విశాలాక్షి సేవా సంస్థ అధ్యక్షుడు గుండా నారాయణస్వామి, శ్రీ దుర్గమ్మ శారీస్ అండ్ మినరల్ వాటర్ ప్రొప్రైటర్ కాల్వ శ్రీనివాసులు, కుంటుమల్ల కార్తీక్, మాస్టర్ వీవర్స్ లింగం చంద్రశేఖర్, చింతా ఓబుల కొండయ్య, చారు గుండ్ల చెన్నప్ప, మాదన పుల్లయ్య, గుండా దేవేంద్ర, నీలూరు తిరుపతయ్య, కుండా లక్ష్మీనారాయణ తదితరులు ఆశీర్వదించారు

## కనువిందుగా కడ్లే గౌరమ్మ ఊరేగింపు



ఉరవకొండ, నవంబర్ 20 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండల పరిధిలోని,గోవిందవాడలో బుధవారం కడ్లే గౌరమ్మ ఊరేగింపు కన్నుల పండువలా జరిగింది. అమ్మవారిని వాహనంపై ప్రతిష్ఠించి పెద్ద ఎత్తున పూలమాలలు వేశా-ారు. ముత్తైదువులు కన్యలు అమ్మవారికి మంగళహారతులు పట్టారు. మేళ తాళాల మధ్య పురవీధుల గుండా అమ్మవారి ఊరేగింపు జరిగింది. భక్తులు మహిళలు నృత్యాలు చేస్తూ ఊరేగింపును అనుసరించారు.భక్తి ప్రపత్తులతో కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గుమ్మేపల్లిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

శింగనమల, నవంబర్ 20 (అనంత ప్రభ)

సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సింగనమల నియోజకవర్గం గౌరవ శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ మరియు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆదేశానుసారం గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వహణ కార్యదర్శి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలోగుమ్మేపల్లి గ్రామంలో బుధవారం తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సభ్యత్వ నమోదు చేసుకోవడం వల్ల ఉపయోగాలు ఈరోజు సభ్యత్వ రుసుము 100 రూపాయలతో తీసుకుంటే 5,00,000/- ప్రమాద బీమా మరియు మట్టి ఖర్చుల నిమిత్తం 10,000/- కల్పించనున్నారు, మరియు విద్య, వైద్య, ఉపాధిలో సహాయంఅందించనున్నారు...అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేయడం జరిగింది



ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దేగల శ్రీనివాసులు దేగల శివయ్య మల్లికార్జున ఓబయ్య వడ్డే రామాంజనేయులు కురువ ఓబులపతి కురువ ఓబులేసు గంగాధర బండి ఎర్రి స్వామి దండు ఈశ్వరయ్య కమ్మర నారాయణస్వామి బ్రహ్మయ్య నాగభూషణ ఆచారి బాలబ్రహ్మం శ్రీనివాసాచారి బెస్త సూర్యనారాయణ హేమంత్ శ్రీరాములు రామ్మూర్తి కురుబ నారాయణస్వామి కురువ ఆంజనేయులు కురుబ శేఖర్ తోట ఓబుళపతి రమేష్ వడ్డే బాలరాజు పూలకుంట ఆదినారాయణ గండే మల్లికార్జున దండు సూర్యనారాయణ దేగల కిరణ్ కోయగూర పెద్దన్న తదితర నాయకులు పాల్గొన్నారు

## యదేచ్ఛగా చెరువు మట్టి తరలింపు పై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు

కూడేరు, నవంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని రామచంద్రపురం చెరువు నుండి ఆదివారం రోజున యదేచ్ఛగా మట్టి అక్రమ తరలింపు పై సమాచారం అందుకున్న మైనింగ్, ఇరిగేషన్ అధికారులు చర్యలకు ఉపక్రమించిన విషయం మరవక ముందే కొందరు మట్టి తరలింపుకు పర్మిషన్లు అనుమతులు ఉన్నాయంటూ బహిరంగంగా బయట ప్రగల్బాలు పలుకుతూ మంగళవారం రోజున రాత్రికి రాత్రే యదేచ్ఛగా రామచంద్రపురం చెరువు నుండి మట్టి తరలింపు విష-యమై సమాచారం అందుకున్న స్థానికులు జిల్లా ఉన్న అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చెరువు నుండి అక్రమ మట్టి తరలింపు తో చెరువు కట్ట దెబ్బతినే పరిస్థితిలో ఉ



న్నందున పశువులు, మూగ జీవాల త్రాగు నీటి అవసరాలు దృష్టిలో ఉంచుకొని ఆంక్షలతో కూడిన మట్టి తరలింపు విషయాలను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా జిల్లా ఉన్నత అధికారులు అక్రమ మట్టి తరలింపు పై సీరియస్ గా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం,

## 15మంది ఖాకీలపై వేటు
## వీఆర్కు పంపుతూ ఎస్పీ జగదీష్ ఉత్తర్వులు

ఉరవకొండ, నవంబర్ 20 (అనంత ప్రభ)

విధి నిర్వహణలో నిర్లక్ష్యం.. అవినీతి ఆరోపణలు.. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సరిగా స్పందించకపోవడం వంటి కారణాలతో ఒకేసారి 15 మంది పోలీసులపై వేటు పడింది. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అంతర్గత విచారణ చేపట్టి సదరు పోలీసులను వీఆర్ కు

వీఆర్కు పంపింది వీరినే..!

పంపుతూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్ కు పంపిన వారిలో ఒక ఏఎస్ఐ కూడా ఉండడం గమనార్హం. ప్రస-్తుతం వీఆర్కు పంపిన వారిలో కొందరు పోలీసులు అసాంఘిక శక్తులతో జతకట్టి దందాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మరికొందరు పోలీస్ స్టేషన్లకు వచ్చే వారితో డబ్బులు వసూలు చేయడం, సెటిల్మెంట్ వంటి వ్యవహారాల్లో తల దూర్చి పోలీస్ శాఖకు చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించినట్లు తెలుస్తోంది. కొన్ని రోజులుగా సదరు పోలీసులపై సమగ్రంగా విచారణ చేసి శాఖాపరంగా చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.

ఎ.రాజశేఖర్ ఏఎస్ఐ కళ్యాణదుర్గం, జాన్సన్ హెడ్ కానిస్టేబుల్ బీకేఎస్, పి.నరసింహులు కానిస్టేబుల్ అనంతపురం, 2.5.5కానిస్టేబుల్ అనంతపురం,



మనోహర్ రెడ్డి కానిస్టేబుల్ రాప్తాడు,అశోక్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ పెద్దపప్పూరు,

ఆర్.శ్రీనివాసరెడ్డి కానిస్టేబుల్ పెద్దపప్పూరు,లోకేశ్వరెడ్డి పెద్దవడుగూరు,పవన్ కుమార్ కానిస్టేబుల్ తాడిపత్రి టౌన్,చాంద్బాషా హెడ్కానిస్టేబుల్ తాడిపత్రి రూరల్,

మల్లికార్జున హెడ్ కానిస్టేబుల్ తాడిపత్రి రూరల్,ప్రసాద్ నాయక్ కానిస్టేబుల్ తాడిపత్రి రూరల్,విజయ్ కుమార్ కానిస్టేబుల్ యాడికి,ముజ్బుల్ రెహ్మాన్ కానిస్టేబుల్ కుందుర్పి,సురేష్ బాబు కానిస్టేబుల్ కుందుర్పి,

## తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో గాడిదల గోల - పశు నియంత్రణ చర్యలు చేపట్టాలి

ఉరవకొండ, నవంబర్ 20 (అనంత ప్రభ)

పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో విపరీతమైన గాడిదల గోల ఉంది. కార్యాలయానికి వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. ద్విచక్ర వాహనంలో కార్యాలయానికి వచ్చే లబ్ధిదారులు భయాందోళనలకు గురికావాల్సి వస్తుంది. కొన్ని పెంకి గాడిదలు రెచ్చిపోవటంతో ద్విచక్ర వాహన చోదకులకు అడ్డువచ్చి ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందని ఆందోళన సం-్వత్రా వ్యక్తము అవుతుంది. గాడిదల యజమానులు తమ పనులను వినియోగించుకొని వాటిని గాలికి వదిలేస్తున్నారు. ఇవి ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్నాయి.

సామూహిక కార్యాలయాలకు కాంపౌండ్ లేకపోవడంతో పశువుల బెడద మొదలైంది. రిజిస్ట్రార్,ఎంపీడీవో, కోర్టు, ఐసిడిఎస్, వీఆర్వో సమావేశం మందిరం, వ్యవసాయ శాఖ కార్యాలయం, ఉద్యానవన శాఖ కార్యాలయాలు ఒకే చోట ఉన్నాయి. ఇప్పటివరకు ప్రహరీ నిర్మించలేదు. దీంతో ఎక్కడపడితే అక్కడ పశువులు దర్శనమిస్తుంటాయి.

ఇది ఇలా ఉంటే పట్టణంలో ఆవులు ఎద్దుల గోల సైతం ఉ



ంది.పశువుల యజమానులు పాలు పిండుకొని వాటిని యథేచ్ఛగా వదిలి వేస్తున్నారు. దీంతో అవి ఆహారం కోసంవీధుల్లోకి, ప్రధాన రహదారుల్లోకి వచ్చేస్తూ వాహన చోదకులకు మిక్కిలి అంతరాయం కలిగిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో వాహన ప్రమాదాలు జరిగిన సంఘటనలు లేకపోలేదు. ప్రమాదాలకు మూల కారణంగా మారిన పశువులను, గాడిదలను నియంత్రించే దిశగా య-జమానులపై కట్టడి చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ప్రజలు కోరుతున్నారు..

## ఆర్ఐ, సర్వేయర్పై అవినీతి ఆరోపణలు

ముదిగుబ్బ, నవంబర్ 20 (అనంత ప్రభ)

ముదిగుబ్బ తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలపై మంగళవారం జిల్లా సర్వే ఏడీ(అసిస్టెంట్ డైరెక్టర్) విజయశాంతి విచారణ చేపట్టారు. ముదిగుబ్బకు చెందిన బాధితులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో గుడ్డంపల్లితండా సర్వేయర్ రాజేష్, అంతకు ముందు పనిచేసిన ఆర్ఐ పవన్ డబ్బులు తీసుకుని తమ భూములు మరొకరి పేరు మీదకు మార్చారని ఫిర్యాదు చేశారు. కలెక్టర్ చేతన్ ఆదేశాలతో జిల్లా సర్వే ఏడీ విజయశాంతి, డీఐలు మురళి, అంజలి విచారణ చేపట్టారు. ఆర్ఐ పవన్ ఎన్నికల సమ-యంలో బదిలీ కావడంతో సర్వేయర్ రాజేష్ను, బాధితులను పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుంజేపల్లి పరిధిలోని భూములను యజమానులకు తెలియకుండా మరొకరి పేరుపై మార్చారని, మళ్లీ తమ పేరుమీదకు మార్చాలంటే డబ్బులు డిమాండ్ చేసినట్లు బాధితులు ఆరోపించారు. ఆర్ఐకి రూ.5లక్షల వరకు లంచం ఇచ్చామని తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని ఏడీ తెలిపారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి కార్తిక మాస ప్రత్యేక పూజలు



శింగనమల, నవంబర్ 20 (అనంత ప్రభ)

శింగనమల మండలం చిన్నజాలలపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఆలయ పూజారి పెద్దన్న వారి ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ పూజారి పెద్దన్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి కి ప్రత్యేకపూజ అలంకరణ మరియు నైవేద్యం సమర్పించడం జరిగింది పూజ అనంతరం వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదములు మరియు అన్నదానము ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా శ్రీరామ తాళాల భజన గాన సంగీతాన్ని ఏర్పాటు చేశారు శ్రీరామ తాళాల భజన సంగీత నాలపించడానికి చిన్న జలాలపురం తాళాల భజన బృందం కేశేపల్లి తాళల భజన బృందం వెంకటం పల్లి తాళాల భజన బృందం సంగీత గాయకులు వచ్చారు

## గత ఎలక్షన్ లో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలపై, పెట్టిన కేసును కొట్టివేయడం,శుభప్రదం



మడకశిర, నవంబర్ 20 (అనంత ప్రభ)

2019 లో జరిగిన ఎలక్షన్ల లో అగలి పోలీస్ స్టేషన్లో వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసును, ఈరోజు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది వై సి . గోవర్ధన్ రెడ్డి వాదనలో పూర్వాపరాలు పరిశీలించి జడ్జి , ఈ కేసును కొట్టివేయడం శుభ పరిమాణం, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఈ కేసును వాదించిన న్యాయవాది వై సి.గోవర్ధన్ రెడ్డి గారికి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు, ధన్యవాదాలు తెలియజేశారు.

## విధులు నిర్వహణలో అలసత్వం వహిస్తున్న జేఎల్ఎం, పట్టించుకోని కరెంటు ఏ ఈ..




కూడేరు, నవంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం విద్యుత్ శాఖలో ఇప్పేరు గ్రామపంచాయతీకి జేఎల్ఎం విధులు సక్రమంగా నిర్వర్తించడం లేదని విధుల పట్ల అలసత్వం వహిస్తున్నారని జేఎల్ఎం ను మార్చాలని పలుమార్లు ముద్దలాపురం గ్రామ సర్పంచ్ ధనుంజయ గతంలో రెండు మూడు-సార్లు కరెంట్ ఏఈ కి ఫిర్యాదు చేశారు. అయినా కరెంట్ ఏఈ జేఎల్ఎం పై విధులు పట్ల పట్టించుకోవడంలేదని కనీసం స్పందన కూడా లేకుండా పోయిందని, సర్పంచ్ వాపోయారు.జేఎల్ఎం పై కరెంటు ఏఈ ఎందుకు చర్యలు తీసుకోవడంలేదో జేఎల్ఎం ను ఎందుకు మార్చలేకపోతున్నారో అర్థం కావడం లేదని ముద్దలాపురం సర్పంచ్ ధనంజయ పత్రికా విలేకరులు తెలియజేశారు.

## అరవకూరు శ్రీ ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన



కూడేరు, నవంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని అరవకూరు గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన బుధవారం రోజున అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో శ్రీ ఆంజనేయ స్వామి ధ్వజస్తంభం , ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ మందా రామాంజనేయులు, మరియు పుట్టా నరేష్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. శ్రీఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టానకు ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చినటువంటి ప్రజలకు ఆలయ ప్రాంగణంలో స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని స్వామివారి ధ్వజస్తంభ ప్రతిష్టాపన ను కార్యక్రమాలను విజయవంతంగా నిర్వర్తించారు.







## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు

తలకాయ మాంసం - అరకిలో
ఉల్లిపాయ - ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు - రెండు స్పూన్లు
కారం - ఒక స్పూను
పసుపు - ఒక స్పూను
గరం మసాలా - ఒక స్పూను
కొత్తమీరు తరుగు - నాలుగు స్పూనులు
ధనియాల పొడి - ఒక స్పూను
ఉప్పు - రుచికి సరిపడా
కొబ్బరి తురుము - ఒక స్పూను
మిరియాల పొడి - అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా

1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి

ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.


దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.

ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తేలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.

ఉడ్ ఫర్నీచర్..



ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.

వీటిమూలల్లో కర్పూరం, నాఫ్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ-స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.

అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.

తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.

ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.

మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు

పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు
పంచదార - 200 గ్రాములు
కోవా - అర కప్పు
నెయ్యి - రెండు స్పూనులు
యాలకుల పొడి - ఒక టీస్పూను
జీడిపప్పులు - నాలుగు
కిస్‌మిస్‌లు - ఎనిమిది

తయారీ ఇలా

1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెట్టి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...

పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %ూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

## సమ్మర్‌లో మీ ఇల్లు ఇలా క్లీన్ చేస్తే అలర్జీలు దూరం..

ఇల్లు క్లీన్ చేయాలని అనుకుంటారు. కానీ, అనుకున్న విధంగా చాలా మంది క్లీన్ చేయలేరు. కిటికీలు, తలుపులు ఇలాంటివాటిని వదిలేస్తారు. అక్కడ దుమ్ము లేదని వదిలేస్తారు. కానీ, ఇది వదిలేసేంత ఈజీ కాదు. అక్కడ దుమ్ము పేరుకుపోయి ఇంటిని మురికిగా మారుస్తాయి. ఇంట్లో దుమ్ము, ధూళి పేరుకుపోవడం వల్ల ధూళి పురుగులు ఆ ప్రాంతంలో స్థిరపడతాయి. ఇవన్నీ కూడా దుప్పట్లు, దిండ్లు, సోఫా, ఇలా వాడే వస-్తువుల్లోకి చేరతాయి. దీంతో అలర్జీలు వస్తాయి. కంటికి కూడా కనిపించని ఇలాంటి చిన్న పురుగులు ఉబ్బసం, అలర్జీలకు కారణమవుతాయి.

ఎండాకాలంలో ఎక్కువగా..

మిగతా రోజులతో పోల్చితే ఎండాకాలంలో ఎక్కువగా దుమ్ము ఉంటుంది. ఈ సమయంలో ఇంట్లో దుమ్ము పేరుకుపోతుంది. కాబట్టి, ఈ సమయంలో రెగ్యులర్‌గా క్లీన్ చేయడం మంచిది.

ఇలా కాకుండా ఉండేందుకు..

మీరు కిటికీలు, తలుపులని రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. కర్టెన్స్ కూడా క్లీన్ చేయడం మంచిది.

చాలా మంది కార్పెట్స్ వాడతారు. దీనిపై చాలా వరకూ దుమ్ము ఉంటుంది. ఇవి అటు నుంచి బెడ్స్ దాకా చేరతాయి. కాబట్టి, వీటిని కూడా మీరు రెగ్యులర్‌గా క్లీన్ చేయాలి.

పెంపుడు జంతువులు ఉంటే..


ఇంట్లో పెంపుడు జంతువులు పిల్లులు, కుక్కల, ఇలా కొన్ని జంతువులు ఉంటే వాటి బొచ్చులో చాలా రకాల సూక్ష్మ క్రిములు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. అందుకోసం వాటిని ఎప్పటికప్పుడు స్నానం చేయించడం, వాటి బొచ్చుని కట్ చేయడం చేస్తుండాలి.

ఇన్ని చేసినా కొన్నిసార్లు దుమ్ము, సూక్ష్మ క్రిములు పూర్తిగా పోవు. ఎప్పటికప్పుడు క్లీన్ చేయడమే వీటిని దూరం చేయడానికి ముఖ్య మార్గం.

అదే విధంగా, చాలా మంది పరుపులు వాడతారు. వీటిని ఎలా మెంటెయిన్ చేయాలో తెలియదు. వాటి కోసం వాక్యూమింగ్, బెడ్‌షీట్స్ రెగ్యులర్‌గా క్లీన్ చేయండి. దీని వల్ల అలెర్జీ కారకాలని దూరం చేయొచ్చు. వీటిని మీరు మీకు ఫ్రీగా ఉన్న రోజు చేయొచ్చు. అయితే, చాలా మంది దీనిని ఆదివారం రోజున పెట్టుకుంటారు. దీంతో ఆ రోజు కూడా వర్క్ చేసిన ఫీల్ వస్తుంది. అలా కాకుండా రోజు ఓ పావు గంట వారం పాటు ఒక్కో రోజు ఒక్కో రూమ్ అన్నట్లుగా చేయండి. మీకు అలసట ఉండదు.

దుమ్ము దులిపేందుకు..

ఇంట్లోని దుమ్ము దులిపేందుకు మీరు వాక్యూమ్ క్లీనర్ వాడొచ్చు. లేని వారు పొడి బట్టని తీసి దులపొచ్చు. ఇది క్లీన్ చేసిప్పుడు మీరు మాస్క్ వేసుకోవడం మంచిది. ఆ తర్వాత మైక్రో ఫైబర్ క్లాత్, దస్టర్‌తో ఓ సారి డీప్ క్లీన్ చేస్తే మంచిది.



# బొమ్మల నిక్కరులో ఆర్ఎక్స్ 100 బ్యూటీ.. అక్కడ చూపిస్తూ పాయల్ అరాచకం



అందం , అభినయం ఉన్నప్పటికీ కొందరు హీరోయిన్లు ఎందుకో చిత్ర పరిశ్రమలో సక్సెస్ కాలేకపోతున్నారు. ఎంతగా ఎఫర్ట్స్ పెడుతున్నా వారికి కాలం కలిసి రావడం లేదు. ఇదే కోవలోకి వస్తారు పాయల్ రాజ్‌పుత్. ఆమె అందం, నటన, ఫిగర్ చూసి ఖచ్చితంగా స్టార్ హీరోయిన్ అవుతుందని క్రిటిక్స్ అనుకున్నారు. పైగా అందాల ఆరబోతకు నో చెప్పకపోవడవం మరో అడ్వాంటేజ్ . ఇన్నీ క్వాలిటీస్ ఉన్నప్పటికీ పాయల్ కెరీర్ అనుకున్న విధంగా సాగడం లేదు.

అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కిన ఆర్ఎక్స్ 100 ద్వారా తెలుగు తెరకు పరిచయ-ంమయ్యారు పాయల్ రాజ్‌పుత్ . అందులో హీరోయిన్ తనే అయినప్పటికీ నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్‌లో నటించారు. అందులోని ఆమె పోషించిన ఇందూ చాలా కాలం పాటు తెలుగు నేలపై మారుమోగింది. ఆ తర్వాత ఎన్టీఆర్ కథానాయకుడు, సీత, ఆర్డీఎక్స్ లవ్, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఒక అతిథి, తీస్‌మార్ ఖాన్, మాయాపేటిక, మంగళవారం, రక్షణ వంటి సినిమాల్లో నటించారు. కానీ ఎందుకో ఆమెకు అనుకున్న విధంగా స్టార్ డమ్ దక్కలేదు.

సస్పెన్స్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన మంగళవారంలో పాయల్ రాజ్‌పుత్ నటనకు మంచి మార్కులే పడ్డాయి. పైగా అందులో బోల్డ్ సీన్స్‌లోనూ హద్దులు చెరిపేసి నటించింది. మంగళవారం సినిమా కోసం అనారోగ్యంతో బాధపడుతూనే నటించిందట పాయల్. ఆ సమయంలో తాను కిడ్నీ సమస్యతో బాధపడ్డానని.. జీవితంలో అతికష్టంగా గడిచిన క్షణాలు అవేనంటూ ఆమె గుర్తుచేసుకున్నారు. మంచినీటిని తక్కువగా తీసుకోవడం వల్ల తనకు కిడ్నీ ఫంక్షనింగ్‌లో సమస్యలు ఎదురయ్యాయని వెల్లడించారు.

ఇక పాయల్ రాజ్‌పుత్‌పై పలుమార్లు ఎన్నో రూమర్స్ వైరల్ అయ్యాయి. ఆమె ఫలానా హీరోతో డేటింగ్‌లో ఉన్నారని, త్వరలోనే పెళ్లి అంటూ ఇలా రకరకాలుగా గాసిప్స్ వచ్చాయి. కానీ వీటిని ఆమె ఏమాత్రం లెక్కచేసే వారు కాదు. మొన్నామధ్య పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో పాయల్ రాజ్‌పుత్ పెళ్లైందంటూ వార్తలు హల్‌చల్ చేశాయి. దీంతో ఓ కార్యక్రమంలో ఆమె స్వయంగా స్పందించారు. ఈ రూమర్స్‌ని చూసి తాను బాగా ఎంజాయ్ చేస్తానని .. ఆ వార్తలు నిజమైతే బాగుండు అనుకున్నానని పాయల్ తేల్చిచెప్పేశారు. తనకు డార్లింగ్ ప్రభాస్ అంటే ఎంతో ఇష్టమని , వీలైతే ఆయనతో కలిసి నటిస్తానని ఆమె స్పష్టం చేశారు.

ఇదిలాఉండగా.. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే పాయల్ రాజ్‌పుత్ ఎప్పుడూ తన కొత్త సినిమా సంగతులు, వ్యక్తిగత వివరాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. దీనిలో భాగంగానే ఇటీవల థాయ్ వెకేషన్‌కు వెళ్లిన ఆమె రూబీ కలర్ బికినీలో బీచ్‌లో అందాల ప్రదర్శన చేశారు. తాజాగా మరో హాట్ ఫోటో షూట్‌ను పాయల్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. బ్లాక్ కలర్ షర్ట్, బొమ్మల నిక్కరు వేసుకున్న పాయల్ తన థిక్ థైస్‌ను చూపిస్తూ కుర్రాళ్లకి గిలిగింతలు పెడుతున్నారు. ఇంకేందుకు ఆలస్యం ఈ ఫోటోలపై మీరూ ఓ లుక్కేయండి.




# మెగాస్టార్ అంటే పిచ్చి ప్రేమ.. చిరు తాగిన టీ కప్‌ని షోకేస్‌లో పెట్టి, ఈ కమెడియన్ రూటే సెపరేట్!





దివంగత నేరేళ్ల వేణుమాధవ్ స్ఫూర్తితో ఎంతోమంది మిమిక్రీ కళాకారులు తెలుగునాట సత్తా చాటారు. వారిలో శివారెడ్డి ఒకరు. ఈ తరంలో మిమిక్రీ అనగానే వెంటనే గుర్తొచ్చే పేరు శివారెడ్డి. ఎన్నో సినిమాల్లో, వేదికలపై ఎందరో ప్రముఖుల గొంతును మిమిక్రీ చేసి నవ్వులు పూయించి మిమిక్రీనే ఇంటిపేరుగా మార్చుకున్నారు. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా పాటలతో, కామెడీతో , మిమిక్రీతో , డ్యాన్సులతో ప్రేక్షకులను అలరిస్తున్నారు శివారెడ్డి. కొన్ని సినిమాల్లోనూ నటించి నటుడిగానూ సత్తా చాటారు.

తెలంగాణలోని రామగుండం పట్టణానికి చెందిన శివారెడ్డి దాదాపు 100 సినిమాలలో నటించడంతో పాటు దాదాపు 6 వేల స్టేజ్ షోలు ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలోని పలు నగరాలు, విదేశాల్లోనూ శివారెడ్డి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. పలు టీవీ ఛానెల్స్‌లో యాంకర్‌గానూ పనిచేసిన శివారెడ్డి తర్వాత ఎందుకో వెనుకబడ్డారు. మీడియాకు దూరంగా ప్రశాంతంగా జీవిస్తున్నారు. అయితే ఇటీవలి కాలంలో వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ తన వ్యక్తిగత, సినిమా, మిమిక్రీకి సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు.

మెగాస్టార్ చిరంజీవి అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయనను ఇన్స్‌పిరేషన్‌గా తీసుకునే తాను మిమిక్రీ, సినిమాలలోకి ఎంట్రీ ఇచ్చినట్లు ఎన్నో వేదికలపై చెప్పారు శివారెడ్డి. ఈ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మరోసారి చిరంజీవిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. మెగాస్టార్‌ను శివారెడ్డి ఎంత ప్రాణంగా ప్రేమిస్తారో ఈ వీడియో చూస్తే తెలుస్తోంది. సదరు ఛానెల్ ప్రతినిధికి తన ఇంట్లో తాను గెలుచుకున్న అవార్డులు, ట్రోఫీలను చూపించారు శివాజీ. ఈ క్రమంలో షోకేస్‌లో కనిపించిన కప్పు అందులో పెట్టిన స్టార్ వెరైటీగా అనిపించి సదరు మీడియా ప్రతినిధి ఇదేంటని అడుగుతాడు.

ఇది మెగాస్టార్ చిరంజీవి తాగిన టీ కప్పు అని.. ఆయన సగం టీ తాగిన తర్వాత ఆ కప్పు అడిగి నేను తాగానని, తర్వాత కప్పుని అడిగి ఇంటికి తెచ్చుకుని షోకేస్‌లో పెట్టుకున్నానని శివారెడ్డి తెలిపారు. దాదాపు 20 ఏళ్ల నుంచి ఈ కప్పును భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నానని చెప్పగా.. లక్షలు ఇచ్చినా ఎవరికీ ఈ కప్పును ఇవ్వనని తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. చిరంజీవిపై శివారెడ్డి ప్రేమను చూసి మెగా ఫ్యాన్స్ ముచ్చటపడుతున్నారు.

# మెగా ట్యాగ్ వాడుకోవద్దు.. అల్లు అర్జున్‌పై చిరంజీవి కామెంట్స్





తెలుగు సినిమా పరిశ్రమలో మెగా, అల్లు ఫ్యామిలీ మధ్య విభేదాలు అత్యంత చర్చనీయాంశమైన అంశంగా మారింది. అయితే సోషల్ మీడియాలో అభిమానులు ఒకరిపై మరొకరు వాగ్బాణాలు సంధించుకొంటూ పోస్టులు ద్వారా వివాదాన్ని రేకెత్తించారు. అయితే ఈ వ్యవహారంలో మెగా హీరోలు, అల్లు అర్జున్ పరోక్ష వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసింది. అయితే అల్లు అర్జున్ వ్యవహారంపై చిరంజీవి సమోచితంగా స్పందించిన తీరు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఆ వీడియో చిరంజీవి చెప్పిన విషయాలు, అలాగే అల్లు, మెగా కుటుంబాల మధ్య విభేదాలకు కారణమైన అంశాల్లో గురించి వివర్లాలోకి వెళితే..

పుష్ప 2 మూవీ రిలీజ్‌కు ఎదురు దెబ్బ.. ఆ దేశంలో షాకిచ్చిన కల్కి వివాదంగత కొద్దికాలంగా పవన్ కల్యాణ్, అల్లు అర్జున్ మధ్య స్వల్ప విభేదాలు చోటు చేసుకొన్నాయి. కొన్ని సభల్లో పవన్ కల్యాణ్ గురించి చెప్పమంటే.. నేను చెప్పను బ్రదర్ అంటూ అల్లు అర్జున్ కామెంట్ చేయడం తెలిసిందే. అయితే అప్పటి నుంచి మెగా క్యాంపుకు స్టైలిష్ స్టార్ దూరంగా ఉంటూ వస్తున్నారు. అలా మెగా ట్యాగ్‌ను వాడుకోకుండా దూరంగా ఉంటూ వస్తున్నారు.

అయితే గత అసెంబ్లీ ఎన్నికల సమ-యంలో నంద్యాలలో పోటీ చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థికి అల్లు అర్జున్ మద్దతు తెలియచేయడానికి వెళ్లడంతో వారి కుటుంబాల మధ్య విభేదాలు మరింత ముదిరాయి. దాంతో మెగా హీరోలు డైరెక్టుగానే అల్లు అర్జున్ తీరుపై స్పందించారు. అవసరమైతే పరోక్షంగా తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. దాంతో ఇరు కుటుంబాల మధ్య అంతరం ఏర్పడిందనే విషయం స్పష్టమైంది.

అయితే ఇటీవల ఓ సినిమా ఈవెంట్‌లో అల్లు అర్జున్ మాట్లాడుతూ.. నాకు ఫ్యాన్స్ ఎవరూ లేరు. నా ఆర్మీని చూసే నేను యాక్టర్ అయ్యాను. నాకు నా ఆర్మీ అంటే చాలా ఇష్టం.. చాలా ఇష్టం అంటూ కామెంట్ చేశాడు. నాకు నచ్చితే ఎక్కడికైనా వెళతా.. ఎవరితోనైనా కలుస్తా అనే విధంగా మాట్లాడాడు. దాంతో వారి మధ్య అభిప్రాయబేధాలు ఉన్నట్టు స్పష్టమయ్యాయి.

ఇదిలా ఉండగా, ఇటీవల మట్కా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. నేను నా పెదన్నాన్న, బాబాయ్ గురించి మాట్లాడుతుంటూనే ఉంటాను. అయితే మనం ఎక్కడ నుంచి వచ్చాం. ఎవరి సపోర్టుతో ఎదిగాం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అలా చేయకపోతే నీవు ఎంత సక్సెస్ సాధించినా దానికి విలువ ఉండదని వరుణ్ తేజ్ కామెంట్ చేశా-రు.

అయితే భోళా శంకర్ ప్రమోషన్స్‌లో భాగంగా చిరంజీవి మాట్లాడుతూ.. ఎవరికి వారు సొంతంగా ఎదగాలి. ఎప్పుడూ మా నాన్న, మా తాత అని

# సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ రివ్యూ

హనీ (సమంత రుత్ ప్రభు) సినీ నటిగా చెలామణి అవుతూ ఓ ప్రాజెక్ట్ కోసం సీక్రెట్ ఏజెంట్‌గా పని చేస్తుంటుంది. ఆమెకు నాడియా అనే కూతురు కూడా ఉంటుంది. అలాగే రాహీ గంభీర్ (వరుణ్ ధావన్) స్టంట్ మాస్టర్‌గా పనిచేస్తూ బన్నీగా సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. విశ్వ అనే కోడ్ పేరుతో పని చేసే జగన్ (కేకే మీనన్) కోసం వీరద్దరూ పనిచేస్తుంటాడు. డేవిడ్ వద్ద ఉన్న ఓ డిస్క్‌ను దొంగిలించేందుకు రెడీ అవుతారు.


సీక్రెట్ ఏజెంట్ హనీ పేరుతో సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేసే సమ-యంలో ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నది? డేవిడ్ వద్ద ఉన్న సమాచారం, దాని వెనుక ఉన్న సీక్రెట్ ఏమిటి? రాహీ గంభీర్‌తో ప్రేమాయణం ఎలా సాగింది? కూతురు నాడియా సినిమా థియేటర్‌లో ఎందుకు ఉంది? సీక్రెట్ ఏజెంట్స్‌గా హనీ, బన్నీ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? విశ్వ కోడ్‌తో జగన్ చేపట్టిన ప్రాజెక్ట్ ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ వెబ్ సిరీస్ కథ.

డేవిడ్ కళ్లు గప్పి ఆయన వద్ద ఉన్న డిస్క్‌ను సొంతం చేసుకోవాలనే ప్లాన్‌తో హనీ ఏజెంట్‌గా పంపడం అనే పాయింట్‌తో కథలోకి తీసుకెళ్లిన తీరు బాగానే ఉంది. కానీ పాయింట్ చుట్టూ రాసుకొన్న యాక్షన్ ఎపిసోడ్ ఎఫెక్టివ్‌గా కనిపించదు. హనీ చేసిన ప్రయత్నంలో జరిగిన యాక్సిడెంట్‌తో కథ ఫ్లాష్ బ్యాక్‌లోకి వెళుంది. అప్పటికే ఏజెంట్‌గా పనిచేసే బన్నీతో పరిచయం, ప్రేమ యూత్‌ను ఆకట్టుకొనేలా ఉన్నాయి. ఆ తర్వాత సినీ నటిగా అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న హనీ ఎందుకు సీక్రెట్ ఏజెంట్‌గా మారిందనేది కన్విన్సింగ్‌గా ఉంది.

నటీనటుల విషయానికి వస్తే.. సీక్రెట్ ఏజెంట్‌గాను, లవర్‌గా, తల్లిగా సమంత మూడు వేరియేషన్స్ ఉన్న పాత్రలో నటించి మెప్పించారు. యాక్షన్ సీన్లలో కష్టపడిన విధానం, అలాగే వరుణ్ ధావన్‌తో కలిసి పండించిన రొమాన్స్ హైలెట్‌గా చెప్పుకోవచ్చు. వరుణ్, సమంత మధ్య లిప్ లాక్ యూత్‌కు పండుగ లాంటి విషయంగా మారింది. నాడియా పాత్ర కథలో భావోద్వేగాలను పండించేందుకు ఉపయోగపడింది. చిన్నారి అద్భుతంగా నటించింది. వరుణ్ ధావన్ ఇంతకు ముందెన్నడూ లేని విధంగా యాక్షన్, ఎమోషన్స్‌తో కూడిన క్యారెక్టర్‌లో ఒదిగిపోయాడు. మిగితా క్యారెక్టర్లు కథలో భాగమై నడిచాయి.
ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్"ఫుడ్ లేదా శృంగారంలో ఏది కావాలంటే? రోజూ అదే కావాలి అంటూ సమంత షాకింగ్ కామెంట్స్"

సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే.. అమన్ పంత్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. జోహన్ హెర్లీన్ సినిమాటోగ్రఫి ఈ మూవీకి స్పెషల్ ఎట్రాక్షన్. ఫైట్స్, ఛేజింగ్ సీన్లను క్యాప్చర్ చేసిన తీరు యాక్షన్ లవర్స్‌ను ఆకట్టుకొనేలా ఉంది. రూసో, రాజ్ డీకే అనుసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి. ప్రియాంక చోప్రా





సిటాడెల్ కథను ఇండియన్ నేటివిటికి మార్చిన విధానం కొత్తగా ఉందని చెప్పుకోవచ్చు.

సమంత యాక్టింగ్, చైల్డ్ సెంటిమెంట్, యాక్షన్ తదితర అంశాల ఆధారంగా రూపొందిన వెబ్ సిరీస్ సిటాడెల్ హనీ బన్నీ. సీక్రెట్ ఏజెంట్ కథాంశం చుట్టు అల్లుకొన్న లవ్, ఎమోషన్స్ కొత్తగా లేకపోయినప్పటికీ.. ఫర్వాలేదనిపిస్తాయి. నాడియా క్యారెక్టర్ ఈ సినిమాకు బలంగా ఉంటుంది. ఈ వారం ఓటీటీలో యాక్షన్ లవర్స్‌కు చక్కటి ఎంటర్‌టైనర్‌గా నిలిచే సిరీస్‌గా ఉంటుంది.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com